

సిలికాన్ వ్యాలీలో స్థానిక కార్పొరేటర్ వి. జగదీశ్వర్ గౌడ్‌తో పాటు స్థానిక నాయకులతో కలిసి మొక్కలను నాటుతున్న విప్ గాంధీ



కొండాపూర్ జేవీజీహిల్స్‌లో దశాబ్ది పార్క్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ హమీద్‌పటేల్, డీసీ వెంకన్న తదితరులు

# హరిత తెలంగాణ ఏర్పాటు దిశగా..

మాదాపూర్, జూన్ 19: అటవీ శాతాన్ని పెంచాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను ఆకుపచ్చని తెలంగాణగా మార్చే దిశగా అడుగులు వేస్తు ముందుకు సాగుతున్నారని విప్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలు, తెలంగాణ హరితోత్సవంలో భాగంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని సిలికాన్ వ్యాలీలో స్థానిక కార్పొరేటర్ వి. జగదీశ్వర్ గౌడ్, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ సుధాంశ్‌లతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అటవీ శాతాన్ని పెంచాలన్న లక్ష్యంతో హరితోత్సవ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్‌ఎస్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, ఎంవీ నారాయణ రెడ్డి, కోటేశ్వరరావు, జీఎస్‌రెడ్డి, వసంత్ కుమార్, గంగల గణేశ్ యాదవ్, సయ్యద్ సర్వార్, కృష్ణ తైలి, వార్డు సభ్యులు శ్రీనివాస్, సహదేవ్, ఖాసీం, ప్రభు, నూరుద్ధీన్, అలీ, మునఫ్ ఖాన్, సలీం తదితరులు పాల్గొన్నారు.



చందానగర్‌లో మొక్కను నాటుతున్న కార్పొరేటర్ మంజులరెడ్డి

**ఘనంగా హరితోత్సవం**

కొండాపూర్, జూన్ 19 : హరితోత్సవంలో పాల్గొని కొండాపూర్ డివిజన్ అంజయ్యనగర్‌లోని వార్డు కార్యాలయం ఆవరణలో కార్పొరేటర్ హమీద్ పటేల్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్, ఏఎంసీ నరేందర్‌రెడ్డి, ఎంటమాలజీ సూపర్‌వైజర్ సత్తార్, రమేశ్, నాయకులు బస్వరాజ్, తదితరులు పాల్గొన్నారు.

**హరిత తెలంగాణ సాధన దిశగా హరితహారం**

హరితోత్సవ కార్యక్రమాన్ని తారానగర్‌లోని పార్కులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ అధ్యక్షుడు రఘునాథరెడ్డి, నాయకులు జనార్ధన్‌రెడ్డి, అక్బర్ ఖాన్, జీహెచ్‌ఎంసీ అధికారులు పాల్గొన్నారు.



మయూరీనగర్‌లో మొక్కను నాటుతున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

**మొక్కను నాటి పరిరక్షించుకుందాం**

మియాపూర్, జూన్ 19 : పచ్చదనం పెంపులో తెలంగాణ రాష్ట్రం అనతి కాలంలోనే జాతీయ స్థాయి గుర్తింపు పొందిందని విప్ ఆరెకపూడి గాంధీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా హరితహారం కార్యక్రమంలో భాగంగా హైదర్‌నగర్ డివిజన్ కింది కుంట చెరువు వద్ద కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావుతో కలిసి సోమవారం విప్ గాంధీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ నేతలు, వార్డు, ఏరియా కమిటీ ప్రతినిధులు, మహిళా నేతలు, కాలనీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



వార్డు కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ హమీద్ పటేల్

● మియాపూర్ డివిజన్ మయూరీనగర్ దివ్యశక్తి అపార్టుమెంట్ లో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కిరణ్, చంద్రిక, మహేందర్, శ్రీనివాస్, ఖాజా, జహంగీర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



కొండాపూర్ బెటాలియన్‌లో మొక్క నాటుతున్న కమాండెంట్ మురళీకృష్ణ

**పార్కు ప్రారంభం..**

శేరిలింగంపల్లి, జూన్ 19: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం కొత్తగూడలోని బొటానికల్ గార్డెన్‌లో టీఎస్‌ఎఫ్‌డీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో ప్రభుత్వవిప్ అరెకపూడి గాంధీ, టీఎస్‌ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరై మొక్కలు నాటారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం హరితవనంగా తీర్చిదిద్దడం జరుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌ఎఫ్‌డీసీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డితో పాటు బొటానికల్ గార్డెన్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిదులు, వివధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



**రాణాలో హరితహారం..**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం హరిత హారం కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఐ తిరుపతిరావు ఎస్‌ఐలు, సిబ్బందితో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఎస్‌ఐ బాషా తదితరులు పాల్గొన్నారు.

**మియాపూర్, జూన్ 19**

## పోలీసు బెటాలియన్‌లో ఓపెన్ హౌజ్..

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా సోమవారం కొండాపూర్‌లోని 8వ పోలీసు బెటాలియన్‌లో కమాండెంట్ పీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో శ్రమదానం, హరితహారం, ఓపెన్ హౌజ్ కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా బెటాలియన్ పరిసరాలను పరిశుభ్రం చేయడంతో పాటు పలువురు అధికారులు, సిబ్బందితో కలిసి మొక్కలను నాటారు. బెటాలియన్‌లో నిర్వహించిన ఓపెన్ హౌజ్‌లో వివిధ రకాల ఆయుధాలను సందర్శనలో ఉంచారు. ఓపెన్ హౌజ్‌కు విచ్చేసిన పాఠశాలల విద్యార్థులకు ఆయుధాల వివరాలను అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమాండెంట్ టీఎన్ సింగ్, సహాయ కమాండెంట్లు రాథోడ్, వీ నరసింహ స్వామి, ఎం రహమాన్, డీ నారాయణదాసు, డీ సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.



ఓపెన్ హౌజ్‌లో ఆయుధాల వివరాలను తెలుసుకుంటున్న చిన్నారులు

## డ్రైనేజీ ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం

కొండాపూర్, జూన్ 19 : డ్రైనేజీ ఇబ్బందులకు శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం ఆయన చందానగర్ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీలోని ఎస్‌టీపీ నుంచి శంకర్‌నగర్ నాలా వరకు రూ. కోటి అంచనా వ్యయంతో నిర్మించనున్న పైపులైన్ నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ మంజులరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు పద్మజ, డివిజన్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, నాయకులు అక్బర్‌ఖాన్, వరలక్ష్మి, యశ్వంత్, అమిత్, సందీప్, దీక్షిత్‌రెడ్డి, రాహులు, కాలనీవాసులు ప్రవీణ్, మానయ్య, బస్వరాజు, బాబు, సత్యం, కాలనీవాసులు పాల్గొన్నారు.



పైపులైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న విప్ గాంధీ, కార్పొరేటర్ మంజులరెడ్డి

### తక్కువ బరువుతో ఆరో నెలలో పుట్టిన

## బిడ్డను కాపాడిన వైద్యులు

కొండాపూర్, జూన్ 19 : అతి తక్కువ బరువుతో ఆరో నెలలో పుట్టిన శిశువుకు చందానగర్‌లోని పారామిత విష్ణు దవాఖాన వైద్య బృందం మెరుగైన చికిత్సనందించి ప్రాణాలు కాపాడారు. చికిత్సకు సంబంధించిన వివరాలను సోమవారం దవాఖానలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్యులు విష్ణువర్ధన్ రెడ్డి వెల్లడించారు. రంగారెడ్డి జిల్లాకు చెందిన రైతు రాఘువేందర్ లక్ష్మి దంపతులు కవలలకు జన్మనిచ్చారు. 9 నెలలకు రావాల్సిన పురిటినొప్పులు 6వ నెలలోనే రావడంతో స్థానిక దవాఖానలో పురుడుపోయగా కవలల్లో ఒకరు మృతి చెందగా, మరో శిశువు కేవలం 670 గ్రాముల బరువుతో ఉంది. మెరుగైన వైద్యం నిమిత్తం పారామిత విష్ణు దవాఖానకు రావడంతో విష్ణువర్ధన్‌రెడ్డి బృందం పర్యవేక్షణలో మెరుగైన వైద్య సేవలందివ్వగా 82 రోజుల పాటు ఇంటెన్సివ్‌కేర్ ఎన్‌ఐసీయూలో అనంతరం శిశువు 1150 గ్రాముల బరువుతో తనంతట తాను శ్వాసతీసుకోవడంతో పాటు పాలు తాగుతుండడంతో పూర్తి ఆరోగ్యవంతంగా ఉన్నట్లు వైద్య బృందం ధృవీకరించడంతో దవాఖాన నుంచి డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు. వైద్య బృందంలో డాక్టర్ రుకేష్‌చారీ, జగన్‌మోహన్, రాజశేఖర్‌రెడ్డిలు ఉన్నారు.

## వ్యభిచారం నిర్వహిస్తున్న నలుగురి అరెస్ట్

కొండాపూర్, జూన్ 19 : అద్దె ఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసిన సంఘటన చందానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యూసఫ్‌గూడ లక్ష్మీనర్సింహనగర్‌కు చెందిన మహ్మద్ సర్వర్ (32) పీఐటీఏ ఆర్గనైజర్, చందానగర్‌లోని నాగార్జున హైస్కూల్ సమీపంలో ఓ డబుల్ బెడ్‌రూంను అద్దెకు తీసుకుని మియాపూర్‌కు చెందిన మినారుల్ షేక్ (31), అతని భార్య అక్లిమ బీబీ (31)లతో కలిసి కొంతకాలంగా వ్యభిచార గృహం నడుపుతున్నాడు. చందానగర్ పోలీసులు పక్కా సమాచారంతో ఆదివారం రాత్రి వ్యభిచార ముఠా ఇంటిపై దాడి చేసి సర్వర్, మినారుల్ షేక్, అక్లిమ బీబీ, భాగీర్థ్ పాశ్వలను అదుపులోకి తీసుకున్నారు. వీరితో పాటు ఇద్దరు విక్టిమ్స్‌ను రెస్క్యూ హోంకు తరలించారు. వీరి వద్ద నుంచి రూ. 1200ల నగదు, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that my client Prasad. V.N. KALIDINDI & DURGA.L KALIDINDI, while taking the Photocopy copies of the Sale Deed vide No. 1910/1998, Dated 23-03-1998, Registered at Ro. Rangareddy at Chandanagar, My client noticed that in the said Original Sale Deed, 1910/1998 of FIRST and FIFTH pages were missing. If the Document of two pages is found or the two pages of the Document is in the custody of any person/s, they may hand over above Document to the undersigned and they will be suitably rewarded.

Sd/- **V. Ravindra Prasad,**
Advocate
Plot No. 70, Opp: Park,
Annapurna Enclave,
Lane between BSNL Office and
Swagath Hotel Chandanagar,
Hyderabad-500 050,
**Ph: 9246207099**,
mail Id: vrprasadlegal@gmail.com